# అల్లరి

ALLARI





## చెప్పుకోండి

- పుట్టినప్పుడు పురుగు!
  పెరిగాక పువ్వుల రాజు?
  **- తుమ్మెద**
- బంగారు బిడ్డలు.
  వెచ్చని దుస్తులు.
  గుర్రపు వెంట్రుకలు?
  **- మక్కజొన్న**
- కొనేటప్పుడు నలుపు,
  తినేటప్పుడు ఎరుపు,
  పారేసేటప్పుడు తెలుపు?
  **- పుచ్చకాయ**

## రంగులేయండి





**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

**ఇగోనుల్ల!** ఇది గూడ మన చెన్నాల్రామలింగం కతనే! మీకు ఎర్కున్నదే గనీ.. మనం మన బాసల జెప్పుకొందం!

ఒకపారి మస్కుల్ల కిష్ణదేవరాయలకు ఒక కలవడ్డది. ఒక బంగారంతోని ఒక జెబ్బర్‌దస్త్ గడి గట్టినట్టు.. గోడలకు వజ్రాలు, వైడూర్యాలు పుదిచ్చినట్టు.. ఇంక నీల్లల్ల తేలుతున్నట్టు కలవడ్డది. రాజాయె మరి! తెల్లారంగనే కచేరి దీశిండు. అందర్ని విలిశి.. కల ముచ్చట ఎర్కజేశిండు. ఆ గడి యాడున్నదో ఎంకులాడుమని జెప్పిండు. అలో అంటే.. పాలో అనలేక.. నపరోదిక్కు ఎంకులాడ వోయిండ్లు అందరూ. రాజ్యంల యాడ జూశినా గిదే ముచ్చట. తిరుక్కంట తిరుక్కుంట ఒక మంత్రి చెన్నాల్రామలింగం తానకు వోయి.. రాజుకు కల అచ్చుడు, అందరూ ఎంకులాడే ముచ్చట జెప్పిండు. ఆయినెను గూడ మదత్ జెయ్యిమని అడిగిండు. తెల్లారి కచేరిల అందరు గూసున్నప్పుడు.. ఒక ముసలాయినె నెత్తీనోరు గొట్టుకుంట, ఏడ్సుకుంట లోపటికి అచ్చిండు. ఏమైందంట రాజు అడుగంగానే.. ''అయ్యా! నా ఇంట్ల దొంగవడి ఆయిన్ని ఎత్కపోయిండు. నువ్వే నాయం జేయాలె!'' అంట కాళ్లమీద వడ్డడు. ''ఆ దొంగ ఎవలో సూసినవా!?'' అంట మల్లడిగిండు రాజు. ''సూశిన గనీ.. పేరు జెప్తె నన్ను జైల్ల ఎయ్యద్దు బాంచెన్!'' అంట బతిమ్లాడిండు. ''సరే జెప్పు!'' అని రాజు అనంగనే.. ''రాజా! మా ఇంట్ల నువ్వే దొంగతనం జేసినవ్!'' అంట దండం బెట్టిండు. ''పాగల్ గానివా! నేను రాత్రి ఊళ్లెనే లేను. నకు రాల్ జెయ్యకు!'' అంట గర్మికచ్చిండు రాజు. ''నిన్న కలల నువ్వే అచ్చి నా ఇంట్లకెల్లి అన్ని ఎత్కపోయినవ్ బాంచెన్!'' అంట మల్ల దండం బెట్టిండు ముసలాయినె. ''అరే! ఏన్నన్న కలల అచ్చినయి నిజమైతాయి? చుప్.. నడువ్!'' అంట గద్దరిచ్చిండు రాజు. ''రాజా! మరి నీకు కలల గనిపించిన గడి నిజంగున్నప్పుడు.. నా కల నిజం గాదా బాంచెన్!'' అంట మల్ల దండం బెట్టిండు. అది ఎవల ఇకమతో తెలిసి.. రాజు నవ్వుకుంట లోపలికి వోయిండు.

# కలల గడి

...✍ పత్తిపాక మోహన్



## మీకు తెలుసా?

ఆకాశంలో ఎగరగలిగే జీవులు పక్షులు మాత్రమే! కొన్ని రకాల పక్షులైతే ఆకాశ మార్గంలో వేల కిలోమీటర్లు వలస వెళ్తాయి. కానీ.. పెంగ్విన్, నిప్పుకోడి, ఈము, కివీ లాంటి పక్షులు ఎగరలేవు. అయితే, ఈ ఎగరలేని పక్షుల్లో పెంగ్విన్‌కు మాత్రమే ఒక ప్రత్యేకత ఉంది. ఈ పక్షులు నడుస్తూనే.. ఏటా 150 నుంచి 200 కిలో మీటర్ల దూరంలోని ప్రాంతాలకు వలస వెళ్తాయి.



## అమర్చండి



L N E O M

☐☐☐☐☐

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## పద్యం - భావం



**పాలను గలిసిన జలమును**
**పాల విధంబుననె యుండు బరికింపంగా**
**బాల చవి జెఱచు గావున**
**బాలసుడగు వాని పొందు వలదుర సుమతీ!**

**భావం :** పాలలో కలిసిన నీళ్లు కూడా చూడటానికి తెల్లగానే ఉంటాయి. కానీ, ఆ నీరు పాలలో కలిసినందువల్ల.. పాలకు ఉండే సహజమైన రుచి పోతుంది. దుర్మార్గుడు కూడా చూడటానికి మామూలుగానే కనిపిస్తాడు. కానీ, మంచివారిలో ఉండే సజ్జన గుణాన్ని పోగొడతాడు. కాబట్టి, చెడ్డవాళ్లతో స్నేహం పనికిరాదు.